ప్రముఖాంధ్ర

ప్రపంచ తెలుగుల మానస పత్రిక

నవంబర్ 2017

సంపుటి : 23 **275** సంచిక : 11

తెలుగుదేశము తేజరిల్లగ తెలుగు వెలుగులు దిశలనిండగ పాడరా ఓ తెలుగువాడా! పదం పాడరా ఓ కలిమితేడా!

ఈ పాటను నా ఊహ యెరిగినప్పట్నుంచీ పాడుతూనే ఉన్నాను. చెన్నయ్ వచ్చిన తరువాత కూడా పాడుకుంటూ వచ్చాను.

కాకతీయుల కాలం నుంచీ 1330 అనుకుంటాను. నన్నయాదులందరూ తెలుగు భాష కోసం అవిరళ కృషి చేసారు! రాజమహేంద్రవర పాలకుడు రాజరాజ నరేంద్రుని కోరిక ప్రకారం తెలుగు భాషాభివృద్ధి కోసం అవిరళ కృషి చేసారు. రాజరాజనరేంద్రుని ప్రేరణతోనే నన్నయ భట్టారకుడు ఆంధ్ర మహాభారత రచనకు శ్రీకారం చుట్టాడు.

రాజమహేంద్రవరం గోదావరీ తీర ప్రదేశం కావడం వల్లనేమో అది సాహితీ క్షేత్రంగా సాహితీ కాణాచియనిపించు కున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు తొలి ఆస్థాన కవి శ్రీపాద కృష్ణమూర్తి గారు అక్కడే పుట్టారు. వారి శిష్యులే తిరుపతి వేంకటకవులు, వారి శిష్యులే కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారు, వారి శిష్యులే భారత తెలుగు ప్రధాని పి.వి. నరసింహారావు గారు, మరో చక్కని చిక్కని మధురకవిత్వాన్ని వ్యాసాలుగా, నాటకాలుగా వ్రాసిన చిలకమర్తి లక్ష్మీనరసింహారావు గారూ రాజమహేంద్రవరవాసే. ఆయుర్వేద వైద్యంలో ఘనాపాటియైన మరో శ్రీపాద కృష్ణమూర్తి గారిదీ రాజమహేంద్రవరం! వేయి నవలలు వ్రాసిన ఘనాపాటి కొవ్వలి నరసింహారావుదీ రాజమహేంద్రవరం! జంపనా, మానాపురం వంటి నవలా రచయితలదీ రాజ మహేంద్రవరమే, కడకు నేను నవలా రచనా చేబట్టిన పిదప అచ్చయినదీ రాజమహేంద్రవరం!

మద్దూరి అన్నపూర్ణయ్య, క్రొవ్విడి లింగరాజు వంటి పత్రికా రచయితలదీ రాజమహేంద్రవరమే! ప్రజా నాట్యమండలి ద్వారా నాటకాల పుట్టిల్లును చేసి 'పుట్టిల్లు' చిత్రంతో మద్రాసులో అడుగుపెట్టిన డా॥రాజరావుగారిదీ రాజమహేంద్రవరం.

ఇంతటి ఉపోద్ఘాతానికి ప్రధాన కారణం రాజమహేంద్రవరపు గోదావరీ తీర జలములను త్రావినవారు ప్రపంచంలో యెక్కడైనా రాణించగలరు.

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారు రాజ మహేంద్రవరపు గోదావరీ నీళ్ళు ఆస్వాదించిన కారణంగా మద్రాసు కాంపోజిట్ స్టేటులో ప్రీమియర్ అయ్యారు. (అప్పటి ముఖ్యమంత్రిని ప్రీమియర్ అనేవారు).

నేను గోదావరీ ప్రాంతం వాణ్ణి కావడం వల్లనే – తెలుగు దేశము తేజరిల్లగ, తెలుగు వెలుగులు దిశల నిండగ – అంటూ 62 సంవత్సరాలు పత్రికా రచయితగా చెన్నయ్‌లో జీవించ కలుగుతున్నాను. ఇంత అదృష్టం సిద్ధింపచేసిన తెలుగు భాషా వ్యాప్తి కొరకు జీవితాంతమూ కృషి చేస్తాను.

తెలుగు భాషా వెలుగులు దశదిశలా వెలుగొందేట్టు చేయమని తెలుగు తల్లిని నిరతమూ ప్రార్థిస్తాను. తెలుగు భాష నా ఊపిరి. నా ఊపిరి ఉన్నంత వరకూ నా భాషావ్యాప్తికి కృషి చేస్తూనే ఉంటాను.

బుధజన విధేయుడు

– గోటేటి శ్రీరామారావు

Editor : **GOTETI SRI RAMA RAO**, Printed, Published & Owned by **G.V.RAO**, Associate Editor at **GOTETI GRAPHICS**, 16 (64), Thambiah Reddy Road, West Mambalam, Chennai - 33.
Phone : 91-44-24742091, 91-44-23716322, 91-44-24894145 - Tele Fax : 91-44-23716322
www.pramukhandhra.org/E.mail : pramukhandhra95@gmail.com
YEARLY SUBSCRIPTION : RS. 216/- PROMOTERS SUBSCRIPTION : RS. 2116/-

'అమ్మ భాష'ను కాపాడుకుందాం

తమిళనాడులో 'తెలుగు' వైభవాన్ని కోల్పోరాదు

తరతరాలుగా ఈ భూమండలంపై ఒక తరం నుంచి మరో తరానికి వారసత్వ భాషగా వచ్చేది ఒక తల్లిభాష మాత్రమే. పుట్టి పెరిగిన వాతావరణం నుంచి భౌగోళిక పరిస్థితుల నుంచి సహజంగా అలవడే భాష కూడా అదే. మనిషిలో కలిగే అనేక భావోద్వేగాలను హృదయాంతరాల్లో నుంచి వ్యక్తీకరించే భావాలన్నింటికి తల్లి వొడిలాంటిది అమ్మ భాష. విశ్వవ్యాప్తంగా ఉండే మనుషులు, సంప్రదాయాలు, సంస్కృతుల సమాహారమైనట్లు... భాషల సమూహం కూడా అంతే! ఆంగ్లభాష ఆధిక్యం చలాయిస్తున్న కారణంగా ప్రస్తుతం అనేక మాతృభాషలు మృతభాషలుగా మారుతున్నాయి. ఈ జాబితాలోకి 'తెలుగు' చేరకూడదని భాషాభిమానులు భావిస్తున్నా... కవులు, కళాకారులు, సాహితీప్రియులు పాటుపడుతున్నా... పాలకుల్లో మాత్రం చలనం కలగడం లేదు. ఫలితంగా తమిళనాట కాణిచియైన తెలుగుభాష పూర్వవైభవం కోల్పోతుంది.

తమిళనాడులోని తెలుగువారంటే ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలలోని ప్రజలకు ప్రాణం. ఇక్కడ పరిస్థితులను నిత్యం వారు పరిశీలిస్తూనే ఉంటారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఏ చిన్న అలజడి జరిగినా అక్కడి ప్రజల చెవులు, కళ్లు ఇటువైపు తిరుగుతాయి. మంచి జరగాలని కోరుకుంటాయి. పాలకులు సైతం పట్టించుకుని తెలుగువారి మన్ననలు పొందాలని అవసరానికి అనుగుణంగా వివిధ కార్యక్రమాలు చేస్తారు. కానీ భాషాపరంగా ఇక్కడ జరుగుతున్న అన్యాయాన్ని మాత్రం తేలికగా తీసుకుంటారు.

రాష్ట్రంలో నిర్బంధ తమిళం

రాష్ట్రంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 37 లక్షల మంది తెలుగువారు ఉన్నారంటారు. అనధికారికంగా రెండు కోట్ల మంది ఉంటారన్నది ఒక నిజం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తర్వాత ఎక్కువమంది తెలుగు మాట్లాడేది కూడా తమిళనాడులోనే. కానీ ఇక్కడ నిర్బంధ తమిళం వల్ల తెలుగు విద్యార్థులు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇక్కడి ప్రభుత్వాలు మాతృభాష పరిరక్షణకు పాటుపడుతూ... మైనారిటీ భాషలకు ముప్పుతెచ్చేలా వ్యవహరిస్తున్నారు. ఇక్కడి తెలుగువారు పరాయిభాషలో పలకరించుకోవలసిన పరిస్థితి వచ్చింది. రాష్ట్రంలో ఒకవైపు ఆంగ్లభాష అమ్మభాషను మింగేస్తుంటే... మరోపక్క తమిళభాష తెలుగుభాష వైభవాన్ని తగ్గించేందుకు కారణమవుతోంది.

తెలుగు సంఘాల కృషి....

తమిళనాడులో తెలుగుభాష పరిరక్షణకు పాటుపడుతున్న ఆంధ్రా సోషల్ కల్చరల్ అసోసియేషన్ (ఆస్కా). అఖిల భారత తెలుగు సమాఖ్య, ప్రపంచ తెలుగు సమాఖ్య, మద్రాసు తెలుగు అభ్యుదయ సమాజం. తెలుగు ప్రాధికార సంఘం, చెన్నపురి తెలుగువాణి, ద్రావిడదేశం, తమిళనాడు తెలుగు యువశక్తి తదితర తెలుగు సంఘాలు, తమిళనాడులోని నిర్బంధ తమిళంపై పోరాడాలి. ❑

అమ్మ భాషను నిలుపుతూన్నది చెన్న పట్టణమే!

తెలుగు భాషను నిలువు దోపిడీ చేసినట్లు తెలుగువారు చాలామంది వెళ్ళిపోయినా, వారి పెట్టే, బేడాలను ఇక్కడే విడిచిపెట్టిపోయారు.

ఏ ప్రాంతపు యాసా లేని భాష ఇక్కడే ఉంది. ప్రభుత్వాలుగానీ, అధికారంగానీ – ఇక్కడ తెలుగు భాషా తియ్యదనాన్ని దోచుకుని పోలేరు. స్వయం కృతాపరాధంగా చెన్నపురి ఆంధ్ర మహాసభను కూల్చివేసినా, త్యాగరాజ నగర్, విజయరాఘవాచారి రోడ్డులోని ఇంద్రభవనం ఆస్కా (ఆంధ్రా సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్) తీరుస్తూనే ఉన్నది. అటు మొన్నటి వరకూ ఆదిశేషయ్య, మొన్నటి వరకూ నరసారెడ్డి పల్లవా సుబ్బారెడ్డి వంటి తెలుగుభాషా ఉద్దండ మహాయోధ నాయకు లున్నంతవరకూ తెలుగు వాడిపోదు. అయితే వారు పెద్ద మనసు పెట్టి ఆంధ్రుల అందరిల్లుగా తీర్చిదిద్దుతూ, సాంస్కృతిక కళా వైభవానికి దోహదకులు కావాలి. తెలుగులు అందరికీ వెలుగు సౌధంగా ఉంటుందనే మా విశ్వాసం.

చెన్నయ్ తెలుగువారి నగరం!

కూమ్ నది (బకింగ్‌హామ్ కెనాల్) కవితల నుంచయినా, తెలుగువారికివ్వాలని పొట్టి శ్రీరాములు గారన్నారు. ఆయన షావుకారుపేటలోని వారు.

కూమ్ నది కావాల అంటే సెంట్రల్ రైల్వే స్టేషను మద్రాసులోని తెలుగువారికి చెందుతుంది. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తెలుగువారిదవుతుంది.

ఇటుగా ఉన్న విక్టోరియా పబ్లిక్ హాలు తెలుగువారిది. విజయనగర రాజులు కట్టినది. దశాబ్దాలుగా చెన్నపురి ఆంధ్ర మహాసభ అక్కడే ఉంది. చాలాకాలం అక్కడ తెలుగు కార్యక్రమాలు జరిగాయ్. అన్నాదొరై వంటివారు పాల్గొన్నారు. టంగుటూరి ప్రకాశం వంటి వారెందరో అక్కడ సమావేశాల్లో పాల్గొన్నారు. చివరివరకూ ఆ భవనాన్ని కాపాడుకోవాలని టి.జి. కమలాదేవి పోరాడారు. ఫలితం లేకపోగా, ఆ భవనానికి వెనుక మరో భవనం నిర్మించి ప్రకాశం భవనమని పేరు పెట్టారు.

ఆ ఆడపిల్ల పిడుగు కావ్య

విశాఖపట్టణంలోని నేవీ చిల్డ్రన్స్ స్కూలులో కావ్య ఐదో తరగతి చదువుతూంది. పర్వతాల నెక్కడంలో (మౌంట్ ట్రెక్కింగు) ప్రావీణ్యం సంపాదించింది. మూడేండ్ల వయసు నుంచీ కొండలను ఎక్కడం ప్రారంభించింది. కొండల చుట్టూ ఉన్న పచ్చదనం చూచి అబ్బురపడి పోతుంటుంది. తల్లితండ్రులు ఆమె ఆసక్తిని చూచి, కొండలపైకి విహారం వెడ్తూన్నప్పుడు కావ్యను తీసుకుని వెడుతుంటారు. ఆమెలోని సాహస క్రీడాసక్తిని వారు గ్రహించారు. డ్యాక్ నోసే ట్రెక్కింగ్‌లో ఆమె తల్లి అడుగులో అడుగు వేసుకుంటూ వెళ్ళడం ప్రారంభించింది. రాజ్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో ఆడపిల్ల కదాయని కావ్య తల్లితండ్రులు అలక్ష్యం చేయలేదు, కావ్య అభ్యాసం మానలేదు. పర్వతారోహణం చేసింది. అపారమైన అనుభవం సంపాదించింది. అప్పట్నుంచీ ఆమె వెనుతిరిగి చూడలేదు.

కావ్య అందరి పిల్లల్లా టీ.వీ. చూస్తూ, కాలక్షేపం చేయకుండా ట్రెక్కింగూ (పర్వతారోహణం) దిశగానే దృష్టిని కేంద్రీకరించింది. ప్రతీ ఒక్క పనికీ కాలనిర్ణయ పట్టిక (Time Table) తయారుచేసుకుంది. బాల్యంలోనే అలాటి పట్టికను వేసుకుని వ్యవహరించడం వీలుకాదు. చదువు మొదటిది మిగతావి తరువాత అనుకునే చాలామంది పిల్లలున్న ఈ లోకంలో ఆమె అలా పట్టిక తయారుచేసుకోవడం విశేషమే! ఆ వయసు పిల్లలందరూ టీ.వీ.లు చూస్తూ, ఆటలు ఆడుకుంటారు. కావ్య మాత్రం తాను తయారుచేసుకున్న కాలపట్టిక ప్రకారం ఆటకూ, చదువులకు సమయం కేటాయించుకోవడం పూర్వజన్మ సుకృతం అనవచ్చు. ఆ వయసులో ప్రతీ పనిని ఓ నిర్దుష్ట ప్రణాళిక ప్రకారం చేయడమే కావ్య గొప్పదనం. నెలలో రెండు రోజులు ట్రెక్కింగ్‌కు వెళ్ళేది. వారంలో ఒకరోజు పరుగులకు (రన్నింగు) మరో రోజు సైక్లింగుకూ, ఇంకోరోజు స్విమ్మింగ్ (ఈత)కూ, ఇంకో రెండు రోజులు సాంస్కృతిక కళలకూ (కల్చరల్ ఏక్టివిటీస్)కూ రోజులో కొంతభాగం చదువుకూ వేసుకున్నట్లుగా తల్లితండ్రులు వేసిన ప్రణాళికకనువుగా వ్యవహరించడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్యయింది. నిర్దేశించిన రోజుల్లోనే తల్లితండ్రులతో కలిసి హిల్ టాప్ రోడ్డు, కంబాలకొండ, యారాడ, మాధవధారలకు ట్రెక్కింగ్‌కు వెళ్ళడం అలవాటు చేసుకున్నది.

ఇవన్నీ శారీరక, మానసిక సంతృప్తిలనొసగుతూ, క్యాంపులవల్ల మిస్సయ్యే రోజుల్లోని పాఠాలను మిత్రులవద్ద వ్రాసుకుంటూ – ఉత్తీర్ణురాలవుతూండేది. స్టేటు లెవెల్ స్పెల్‌బీ పోటీల్లో, ఒలంపి యాడ్స్‌లో పతకాలను గెలుచుకున్నది. ఇంటివద్ద పియానో అభ్యసిస్తూ గ్రేడ్లు సాధించింది. సంగీతంలో, భరతనాట్యంలో, స్విమ్మింగ్స్‌లో నిపుణత సాధించింది.

ఇలా బహుముఖ రంగాల్లో ప్రావీణ్యమొందిన కావ్యకు పూర్వజన్మ సుకృత ఫలమేమో! ఇంకా ఇంకా ఎన్నెన్నిటిలోనూ అధ్యయనాలు సలిపి, ఉత్తుంగ హిమశిఖరాలనందుకోవాలన్న కాంక్షగల కావ్యను సిద్ధం నమః అని మనసారా ఆశీర్వదిస్తున్నాం. ❑

ఆనాడు పెద్దగా చెప్పుకోతగ్గవి కాంగ్రెస్, కమ్యూనిస్టు!

కాంగ్రెస్ అధికార పక్షంగానూ కమ్యూనిష్టులు ప్రతిపక్షంగానూ ఉండేవారు. జవహర్లాల్ నెహ్రూ ప్రధానిగా ఉండేటప్పుడు, కమ్యూనిష్టు పార్టీ ప్రతిపక్ష పార్టీ. ఆ పార్టీ నాయకుడు తెలుగువాడైన పుచ్చలపల్లి సుందరయ్య, సాదా సీదాగానే ఉండేవాడు. అప్పుడు సోవియట్ రష్యా నుంచీ అధికార కార్యవర్గం వచ్చింది. వారూ, నెహ్రూ, బాల్కనీలో నిలబడి ఉన్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుణ్ణి చూడాలనుకున్నారు. వేచి వుండండి – కొద్దిసేపట్లోనే ఆయన వస్తారన్నారు నెహ్రూ. వారు దృష్టి నిగిడ్చి చూస్తున్నారు. సైకిల్ తొక్కుకుంటూ ఒకాయన వస్తున్నాడు, చూడండి! ఆయనే మా ప్రతిపక్ష నేత పుచ్చలపల్లి సుందరయ్య – అనేసరికి వారందరూ చూచి విస్తుపోయారు. ఇలాటి నిరాడంబర నేతలున్నారా?

పుచ్చలపల్లి సుందరయ్య :

స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజానాయకుడు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని అలగాని పాడులో జన్మించారు. 1925లో విప్లవ భావాలు గల సమితిని స్థాపించారు. 1930లో ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని రెండు సంవత్సరాలు కఠిన కారాగార శిక్షను అనుభవించారు. 1936, 1946లలో కూడా జైలు శిక్షను అనుభవించారు. 1934లో తెలుగునాట కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. 1939-1942ల మధ్య అజ్ఞాతంలో గడిపారు. 1946 నుండి విశాలాంధ్ర ఏర్పాటుకు కృషి చేశారు. 1952-1954 మధ్య రాజ్యసభ సభ్యుడిగాను, 1955-1967 మధ్య రాష్ట్ర శాసనసభ సభ్యుడిగాను కొనసాగారు. కమ్యూనిస్టు (మార్క్సిస్టు) కార్యకలాపాలలో నాయకుడిగా వ్యవహరించారు. సంఘ సంస్కర్త, అస్పృశ్యతా నివారణకు, కుల విభేద నిర్మూలనకు కృషి చేశారు. హైదరాబాద్‌లో ఉన్న సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆయన కీర్తిని ఇప్పటికీ చాటుతూ ఉంది.

ఏరువాడ పంచెలనే ఏడుకొండలవాడు ధరిస్తాడు!

ఏరువాడ అనేది కృష్ణా తుంగభద్రా నదుల మధ్యనున్న గద్వాల ప్రాంతం. ఇక్కణ్ణుంచే ఏడుకొండల వానికి పంచెలు నేసి పంపిస్తారు. ఈ వివరాలు ఈ వ్యాసంలో వివరంగా చదవండి.

– ఎడిటర్

ఏరువాడ పంచెలవాడు!

ఏడుకొండలవాడు... సదా 'ఏరువాడ' పంచెలవాడు. అలంకరణ ఏదైనా కావచ్చు... ఏడాది పొడుగునా స్వామి ధరించేది ఈ 'ఏరువాడ' పంచెలే!

కలియుగ ప్రత్యక్ష దైవం వెంకన్నకీ, గద్వాల ఏరువాడ జోడు పంచెలకు విడదీయరాని బంధం ఉంది. బ్రహ్మోత్సవాల అంకురార్పణ ఉత్సవం రోజు (ఇవాళ) స్వామి వారికి వీటిని తొలిగా అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. స్వామివారి తల భాగం నుంచి కాళ్ల వరకు అలంకరించడానికి మెత్తగా ఉండే నూలు (కాటన్) పట్టుతో తయారుచేసిన జోడు పంచెలు అందించే అవకాశం గద్వాల ప్రాంతానికి దక్కడం స్థానికులు తమ పుణ్యంగా భావిస్తారు.

సుమారు 350 సంవత్సరాల క్రితం గద్వాల సంస్థానాధీశుడు నల్ల సోమనాద్రి భూపాలుడు తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సమయంలో పంచెలు సమర్పించే ఆనవాయితీకి శ్రీకారం చుట్టారు. అలాగే ఆయన స్వామికి అనేక ఆభరణాలు అందించారు. శ్రీకృష్ణదేవరాయలు, మైసూరు మహారాజు తదితరులు కానుకలుగా అందించిన ఆభరణాలతో పాటు గద్వాల సంస్థానాధీశులు ఇచ్చిన వాటిని నేటికి కూడా శ్రీవారి ఉత్సవ మూర్తులకు అలంకరిస్తున్నారు. తిరుపతిలో సోమనాద్రి భూపాలుడు దానం ఇచ్చిన నాలుగు ఎకరాల్లో పూసిన మల్లెపూలనే ఇప్పటికీ స్వామి వారికి తొలి పుష్పాలుగా సమర్పిస్తారు. ఆనాడు మొదలైన ఏరువాడ జోడు పంచెల సమర్పణ సంప్రదాయం అవిచ్ఛిన్నంగా కొనసాగుతోంది. ఆరోజుల్లోనే గద్వాల చేనేత కార్మికులను సోమనాద్రి భూపాలుడు బెనారస్‌కు పంపించారు. అక్కడ కాటన్‌కు పట్టును నేయడంలో మెలకువలను వారు నేర్చుకుని వచ్చారు. ఏరువాడ జోడు పంచెలతో పాటు గద్వాల పట్టుచీరలు కూడా అక్కడివారు నేస్తారు. ఏరువాడ జోడు పంచెలను ముందుగా అక్కల వాసుదేవప్ప వంశం వారు, తరువాత కొంకతి వెంకటస్వామి వారసులు నేస్తూ వచ్చారు. ఇప్పుడు మహంకాళి వంశీయులు ఆరు సంవత్సరాలుగా నేస్తున్నారు.

తిరుమలేశునికి ప్రతియేటా గద్వాల నుంచి జోడు పంచెలను గద్వాల సంస్థానాధీశులు నేయిస్తారు. ఇందుకు అవసరమైన ఖర్చును కూడా వారే భరిస్తారు. ప్రస్తుతం గద్వాల సంస్థానాధీశుల వారసురాలు శ్రీలతా భూపాల్ ఆ బాధ్యతలు చూస్తున్నారు. ఎనిమిది సంవత్సరాల క్రితం కొకంతి వెంకటస్వామి వారసులు జోడు పంచెలను నేయలేమని చెప్పడంతో రెండేళ్లపాటు కోయంబత్తూరులో నేయించారు. సంస్థానాధీశుల కుటుంబానికి సన్నిహితుడిగా ఉంటూ వస్తున్న మాజీ మంత్రి డీకే సమరసింహారెడ్డి ఇది గమనించి, గద్వాల చేనేత కార్మికులను పిలిపించి, జోడు పంచెలను నేయాలని అడిగారు. చాలామంది కాదన్నారు. చివరకు మమంకాళి కరుణాకర్ ముందుకు వచ్చి తాను నేయిస్తానని హామీ ఇచ్చారు. ఆయన ఆరేళ్లుగా గద్వాలలో ఏరువాడ జోడు పంచెలను నేసి స్వామివారికి సమర్పిస్తున్నారు. ప్రతి సంవత్సరం గద్వాల సంస్థానం నుంచి లేఖ అందుకున్నాక, గద్వాలలో వీటిని నియమంగా నేస్తున్నారు.

పంచెల తయారీకి ప్రత్యేకంగా తయారుచేసిన చేతి మగ్గం వాడతారు. ముగ్గురు వ్యక్తులు నేస్తూ ఉంటే ఇద్దరు కండెలు, పట్టు అందిస్తారు. మరొకరు పర్యవేక్షిస్తారు. 45 గజాల పట్టు, 26 గజాల కాటన్ దారం కండులతో, మగ్గంపై వీటిని నేస్తారు. జోడు పంచెలు 11 గజాలు (10 మీటర్లు) పొడవు, రెండున్నర మీటర్ల వెడల్పు ఉంటాయి. వీటిని నేయడానికి 41 రోజుల సమయం తీసుకుంటారు. ఆరోజుల్లో తెల్ల దుస్తులు మాత్రమే ధరిస్తారు. ఇతరుల ఇళ్ళకు వెళ్లరు. ఒకపూట మాత్రమే భోజనం చేస్తారు. నిత్యం గోవింద నామాలను స్మరిస్తూ పంచెలు నేస్తారు. ఈ పంచెలను స్వామివారి తలపై ఉండే కిరీటం కింది నుంచి భుజాల మీదుగా... నడుముకి దిగువన... కాళ్ల వరకు మూల విరాట్ విగ్రహానికి కడతారు.

ఈ పంచెలను దసరాకు ముందే అందిస్తారు. వాటిని స్వామి వారికి అందించే సమయంలో అర్చకస్వాములు పూజలు నిర్వహిస్తారు. వాటిని నేసిన కార్మికులు గర్భగుడిలోకి వెళ్లి స్వామి వారికి సమర్పిస్తారు. పంచెలు అందించే సమయంలో ముందు వైపున ఎవరికీ ఏమీ కనబడకుండా పరదా వేస్తారు. వెంకటేశ్వర స్వామి ప్రధాన పూజారి రమణ దీక్షితులు పంచెలను బంగారు పళ్లెంలో ఉంచి, గద్వాల నుంచి ఏరువాక జోడు పంచెలు వచ్చాయని స్వామివారి చెవిలో మూడుసార్లు చెపుతారు. తరువాత స్వామి వారికి హారతి ఇచ్చి పంచెలు సమర్పిస్తారు. దసరా ఉత్సవాల నుంచి ఈ జోడు పంచెలతో స్వామి వారిని నిత్యం అలంకరిస్తారు. ప్రతి శుక్రవారం స్వామి వారికి చక్ర స్నానం చేయించి పాత పంచెను మార్చి కొత్త పంచె కడతారు. సంవత్సరం అనంతరం మళ్లీ గద్వాల నుంచి కొత్త పంచెల సమర్పణ జరుగుతుంది. ఏడుకొండలవాడు అనునిత్యం ఏరువాడ పంచెలవాడై భక్తులను అనుగ్రహిస్తుంటాడు.

– బొజ్జ రాజశేఖర్‌కు కృతజ్ఞతలు

జి.ఎం.ఆర్. ఉపాధి వరలక్ష్మి

జి.ఎం.ఆర్ - అంటే గ్రేట్ మదర్ కేర్!

జి.ఎం.ఆర్ అను మూడు అక్షరాల్లోనూ మూడు వేదాలసారం ఉంది. అందుకే ఋగ్ అథర్వణ యజుర్వేద సారాలను సామవేదము సంగీతాత్మకంగా చెప్పింది. అందుకే సంగీతం పంచమవేదం అంటారు కొందరు. కానీ సంగీతమంతా సామవేదంలోనే ఉంది. ఋగ్ యజుర్ అథర్వణ సామవేదాల శ్లోకాలన్నీ సంగీ తాత్మకంగానే ఉంటాయ్. దీర్ఘహ్రస్వాలను పలికే సామర్థ్యంగల పండితునకు నాలుగూ కరతలామలకాలే! తప్పు పలికితే అవి దోషములవుతాయ్. దోహరహితంగా పలుకడం పండితుల లక్షణం.

అలాగే దోషరహితంగా వ్యాపారం చేసే వ్యాపార పండితులు జి.ఎం.ఆర్. వారు. జి.ఎం.ఆర్. అంటే గ్రంధి మల్లిఖార్జునరావు. ఆయన శ్రీకాకుళం రాజాం నుంచీ రాజాలా వ్యాపారరంగంలో ప్రవేశించారు. రాజాలానే వ్యవహరిస్తు న్నారు. ఆయన ఏ వ్యాపారం చేసినా పెద్ద ఎత్తుననే చేస్తారు; ఏ ఉపకారం చేసినా పెద్ద ఎత్తుననే చేస్తారు.

జనులకు ముఖ్యంగా కావల్సినవి విద్య, వైద్యం, ఉపాధి. ఈ మూడింటినీ కూర్చడంలో ప్రభుత్వం ముందుండాలి. ముందుందో లేదో మనకు తెలుసు! ప్రైవేటు సంస్థలు రంగంలోకి రావాల్సి వచ్చింది. ఈ విషయాన్ని గ్రహించిన జి.ఎం.ఆర్. సంస్థ అధినేత గ్రంధి మల్లిఖార్జునరావు జి.ఎం.ఆర్. వరలక్ష్మీ ఫౌండేషన్‌ను ప్రారంభించారు. ఇది సోషల్ రెస్పాన్సుబిల్టీ సంస్థ. (కొన్ని కొన్ని విషయాలకు ఆంగ్ల పదాల్ని వాడక తప్పదు). ఈ సంస్థ విద్య, వైద్యం, ఉపాధి విషయాల్లో అమేయంగా కృషి చేస్తూన్నది.

నిరుద్యోగులైన యువతీ యువకులకూ, నిరుపేద మహిళలకూ ఎన్నో విషయాల్లో ఉచిత శిక్షణ యిస్తున్నది. వాళ్ళ కాళ్ళపై వాళ్ళు నిలబడే వరకూ దోహదకార మవుతున్నది. విద్య వైద్య రంగాల్లో నిపుణత సాధించేంతవరకూ చేయూతనిస్తున్నది. చేతిపనులను ప్రోత్సహిస్తున్నది. సెల్ఫ్ డెవలప్‌మెంటు కార్యక్రమాలకు చేయూత నిస్తున్నది.

ఇంట్లో తీరికగా కూర్చునే ఆడవాళ్ళకు సహితమూ చేతి కాగితపు తయారీ, నార ఉత్పత్తుల తయారీ, అందు అరటినార ఉత్పత్తుల తయారీని కూడా చేర్చారు. దుస్తుల తయారీ, డి.టి.పి. వంటి వాటిలో కూడా శిక్షణ యిస్తున్నారు. ఇప్పటివరకూ ఓ యాభైవేల మందికి శిక్షణ యిచ్చి వారంతట వారు ఉపాదికారకులు కావడం సామాన్య విషయం కాదు.

'సృజన మహిళా పరస్పర సహాయక సహకార సంఘం' పేరిట సహకార సంస్థగా ఏర్పడ్డారు. ఈ సంస్థ ద్వారా ఆర్డర్లను తీసుకుని, అందుకనుగుణంగా 'జిఎంఆర్ విఎఫ్'లోని వర్క్‌షెడ్‌లో తయారుచేస్తారు. వాటిలో ల్యామినేటెడ్ జూట్‌తో క్యారీ బ్యాగులు, ఫైల్ ఫోల్డర్లు, మార్కెట్ బ్యాగులు, ఆక్స్‌ఫర్డ్ జూట్‌తో లాప్‌టాప్ బ్యాగులు, లేడీస్ పర్సులు... హాండ్‌మేడ్ పేపర్‌తో పేపర్‌బ్యాగులు, పెన్ స్టాండ్లు, ఫోటో ఫ్రేములు... క్లాత్‌తో ఇక్కత్ ఫోటో ఫ్రేములు, కాటన్ షర్టులు, కుర్తీలు... ఆసుపత్రు లకు అవసరమైన పేషంట్ గౌన్లు, అప్రాన్స్, యూనిఫామ్స్ తయారు చేస్తున్నారు.

మార్కెట్ కల్పించడం కోసం 'ఎంపవర్ (ఈఎంపిడబ్ల్యూఇఆర్ – ఎనేబ్లింగ్ మార్కెటింగ్ ఆఫ్ ప్రొడక్ట్స్ ఆఫ్ విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్) పేరిట బ్రాండ్‌ను ఏర్పాటుచేసారు. సంస్థ రజతోత్సవాల సందర్భంగా 'జిఎమ్ఆర్' ఛైర్మన్ గ్రంథి మల్లికార్జునరావు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన తాను 'గివింగ్ బ్యాక్ టు ది సొసైటీ' సిద్ధాంతాన్ని విశ్వసించి ఈ పనులన్నీ చేస్తున్నట్టు చెప్పారు.

ఈ సందర్భంగా 'జిఎమ్ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్'లో టైలరింగ్, జ్యూట్ బ్యాగుల తయారీ, డిటీపిలలో శిక్షణ తీసుకుంటున్న కొందరు కళ్లలో కలల వెలుగు నింపుకున్న ఆనందం తొణికిసలాడుతూండడం గుర్తించదగిన విషయమైనది. ❑

పాండవులు నిర్మించినటువంటి అద్దాల మయసభ!

దూరినవారికి దారి దొరకదు!

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో... ఎటువైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే... అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం' (సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!

దుర్యోధనుని తికమకలు పెట్టినట్లు పెడుతుంది!

దారి కనుక్కోగలరా? పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దుతిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలాగే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటుచేసి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటుచేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు. పైనా, కిందా, ఎటువైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు. కనిపిస్తుంటే... అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటువైపు వెళ్లామో... అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు, అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే, ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్ళను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోషపడుతూ ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో సందర్శకులు బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

సామెతలు-ఆమెతలు...

"**రా**ముని వంటి రాజుంటే హనుమంతుని వంటి బంటూ ఉంటాడు..." అన్నది తెలుగులో సామెత. ఇటువంటి సామెత ఒకటి తమిళ రాష్ట్రంలోనూ ఉన్నది. అది "రామన్ పోల రాజా ఇరుందా హనుమనై పోల సేవకను ఇరుప్పాన్" అన్నది తెలుగులో రాముని వంటి రాజు తమిళంలో రామనై పోలరాజు" అయ్యింది. "హనుమనై పోలసేవకు" అన్న తమిళ పదం హనుమంతుని వంటి బంటూ (సేవకుడు) ఉంటాడు అయ్యింది. ఈ సామెత రాజులో రాముని యొక్క గుణగణాలు ఉంటే రామునికి హనుమంతుడెట్లా సేవ చేశాడో, అదేవిధంగా రాముని వలే ఉన్న రాజుకు హనుమంతుని లాంటి సేవకుడు ఉంటాడన్నది తెలియచెబుతుంది. ఇలాగే తమిళం, కన్నడం, సంస్కృతాలలోనూ తెలుగులో ఉన్న సామెతలను పోలిన సామెతలు ఉన్నాయి.



"**అం**గైయ్ తోరిసి అవలక్షణ అన్నిసి కొండహగె"... అరచేయి చూపి అవలక్షణ మనిపించుకొన్నట్లు. చాలామంది హస్తసాముద్రికులుంటారు. వారు అరచేతిలోని రేఖలను చూసి ఆ వ్యక్తి మంచి చెడ్డలు చెబుతూ ఉంటారు. అట్లాగే కన్నడంలోనూ పై సామెత ఉంది. మంచి చెబుతాడని అరచేయి చూపిస్తే ఆ వ్యక్తిలోని అవలక్షణాలను ఏకరువు పెట్టాడట ఒక హస్తసాముద్రికుడు. దానితో ఆ వ్యక్తి మనస్సులో బాధపడవలసిందే కదా! అలా అరచేయి చూపకండి, బాధపడటం మానండి అన్న సత్యాన్ని ఈ సామెత తెలియజేస్తుంది. "అంగైయ్" అంటే అరచేయి. దానిని "తోరిసి" అంటే చూపించి, "అవలక్షణ", "అవలక్షణ అన్నిసి" అనిపించు "కొండహగె" కొనసట్టు అని అర్థం.

బాలసాహితీ సేవకుడు రెడ్డి రాఘవయ్య

ఆంధ్రుల చరిత్ర చెప్పవలయునన్న చాళుక్య రాజుల చరిత్రే ముఖ్య ఆధారమై ఉన్నది!

ఆంధ్రత్వమాంధ్ర భాషాచ నాల్పస్య తపసః ఫలమ్ - అని అప్పయ్య దీక్షితులు ఆంధ్రభాషను కొనియాడాడు! ఇతడు తెలుగువాడు కాడు, తమిళుడు. తంజావూరు నేలిన తెలుగు చక్రవర్తులు నాయకరాజులలో ప్రముఖ నాయకుడు రఘునాథ నాయకుడు తెలుగునెంత గానో ప్రోత్సహించాడు. ఓ పెద్ద గ్రంథాలయమునే స్థాపింపచేసాడు. నిజం చెప్పాలంటే తెలుగు రాష్ట్రంలో కన్నా తంజావూరులో తంజావూరు రాజుల కారణంగా తెలుగు బాగా అభివృద్ధి చెందింది. ప్రసిద్ధ గ్రంథాలయం తంజావూరులోనే ఉన్నది. ఇదంతా రఘునాధరాయుని కాలం తెలుగుకు స్వర్ణయుగమనే చెప్పాలి.

ఆంధ్రులు ముఖ్యంగా అపార విజ్ఞానవంతులు, బహుభాషా కోవిదులు, పరిపాలనా దక్షులు, సాంస్కృతిక సంప్రదాయ రక్షకులు. ధర్మప్రవర్తకులు.

మన వాఙ్మయ చరిత్ర క్రీస్తు శకం 1022 నుంచే తెలుస్తున్నది. అదైనా రాజరాజ నరేంద్రుడు, నన్నయ భట్టారకుణ్ణుంచే తెలుస్తున్నది. అంతకు పూర్వం 400 సం॥రాల తెలుగు భాష ఉన్నట్లు తెలుస్తూన్నదని అంచనా వేస్తున్నారు గాని, వేయి సంవత్సరాల క్రితం నుంచీ తెలుగు భాష ఉన్నట్లు తెలుస్తూన్నది. తెలుగు ఏ భాషకూ అనుసంధాన భాష కాదు. ఏ భాష నుంచీ జనించలేదు. వివరంగా చెప్పాలంటే తెలుగు భాషా పదాలు ఆంగ్లం, లాటిన్ భాషల్లోకి పాకిపోయాయి.

జనని సంస్కృతంబు అనడం కూడా సరికాదు. తెలుగులోని లఘు గురు అక్షరాలెన్నో వాడుకలో లేకుండా పోయాయి. ఋ ౠ ఌ ౡ అక్షరాల వాడుక కూడా అదృశ్యమైంది. సంగీతపరమైన అజంతా భాష యన్న స్పృహ కూడా ఎవరికీ రావడం లేదు.

వేల సంవత్సరాల వయసుగల తెలుగు భాషకే ప్రమాదమూ లేదు. యూనెస్కో వారు నశించే భాషలన్నదానిలో 'తెలుగు' ఉండనే ఉండదు. కానీ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు భాష నశిస్తే జాతి నశిస్తుందన్న మాటను ప్రతీ తెలుగువాడూ గుర్తుపెట్టుకోవాలి.

ప్రపంచంలోని పలు దేశాల్లో తెలుగువారున్నారు. తెలుగువారు లేని దేశమొక్కటీ లేదు. కానీ వారికి విలువైన జీవితం యిచ్చినది తెలుగేనని గుర్తుపెట్టుకోవాలి. నిరంతరమూ వారు మాతృభాషలోనే మాట్లాడాలి. ముఖ్యంగా ఇంట్లోనూ, పిల్లలతోనూ తెలుగులోనే మాట్లాడాలి. వారు ఇంగ్లీషు కానీ, మరో స్థానిక భాషను మాట్లాడినా తల్లిదండ్రులు తెలుగులోనే సమాధానం యివ్వాలి.

ముఖ్యంగా మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్ పదాలను చెంతకు రానీయకూడదు. 'సన్ టీవీలో 'ఆంటీ-ఇంజి ఉందా?' అని ఓ అమ్మాయి వచ్చినప్పుడు, నాకెంతో బాధ కలుగుతుంది - ఆ పెద్దావిడ - ఇదిగో - అశ్వగంధా యింకా యేవో ఉన్నాయని / అరవంలోనే జవాబిస్తుంది. మాతృభాషయైన తెలుగును యువతకు వారి మాతృభాషలో సమాధానమొసగి సమాధానపరచాలి. మాతృభాషా పరిరక్షకులుగా పెద్దవాళ్ళుంటే, పిల్లలు సంస్కారవంతులైన భాషాపరులవుతారు.

మాతృభాషా దినోత్సవాలు కాదు, మాతృభాషా వచోత్సవాలు నిరతమూ యింట్లో జరగాలి. తెలుగు భాష వర్ధిల్లాలి.

బుధజనులూ, విద్యావంతులూ, చాళుక్యరాజులకు పూర్వమున్న తెలుగుపై పరిశోధనలు సలుపాలి.

- గోటేటి శ్రీరామారావు

సర్వేజనాస్సుఖినోభవన్తుగా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ దుష్టస్వభావులను అదుపులో పెట్టాలి!

ప్రస్తుతం మనదేశంలో పౌరసత్వరాహిత్య ప్రవర్తనకీ, ప్రభుత్వాల ధోరణికీ పొంతన లేకుండాపోతున్నది.

రహదారులమీద బహిరంగ హత్యలూ, బలాత్కారములూ, బలవన్మరణాలూ, దుర్మరణాలూ, మానభంగాలూ, విచ్చలవిడిగా దోపిడీలూ ఎన్నో జరుగుతున్నాయ్.

ప్రజల్లో ఆత్మవిశ్వాసం నశించిందా? ప్రభుత్వం కట్టుదిట్టమైన నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమవుతుందా - తెలియడం లేదు.

మాతృభాషా రాష్ట్రం విషయంగా పోరాడి, దేశాన్ని విడగొట్టిన మనం ఎంతగా నష్టపోయామన్న విషయం మనకు తెలియడంలేదు. సరిహద్దుల్లోని తెలుగువారు, సరియైన తెలుగు బోధనా పాఠశాలలు లేక తెలుగుకు దూరమవుతున్నారు.

రిజర్వేషన్లు వచ్చిన తరువాత చాలామంది తెలుగువారు విద్యా ఉపాధుల కోసం విదేశాలబాట పట్టారు.

కొందరు (అంటే ఒకరో, ఇద్దరో, ముగ్గురో) ఈ దేశపు మన్ను మీద పుట్టి, పెరిగి, ఈ దేశస్థుల సంస్కృతిపైననే విరుచుకుని పడుతూన్నారు. దుర్భాషలాడుతున్నారు. పుస్తకాలను వ్రాస్తున్నారు, ప్రచురిస్తున్నారు.

వారినీ, వారి దుస్సాహిత్యాన్ని అరికట్టే పౌరుషంగల ప్రభుత్వాధినేతలు లేకపోవడం దౌర్భాగ్యంగా భావిస్తున్నాం.

ముఖ్యంగా అది తెలుగుగడ్డమీద, మీదు మిక్కిలి రాజధానీ నగరంలో జరగడం విచారకరం, దుస్సాహసమని చెప్పాలి.

ప్రభుత్వ అధికార పక్ష అసెంబ్లీ నేతయైన శ్రీ టి.జి. వెంకటేష్, అలాంటి వారిని గర్హించడం సంతోషంగా ఉంది.

కుల విద్వేషాలను పెరగకుండా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రీ, తెలంగాణా ముఖ్యమంత్రీ బాధ్యత వహించి, యిలాటి దుష్కృతులను ఘట్టిగా మందలించడం ముఖ్య అవసరమని వేదనను నివేదిస్తున్నాం.

భారత రాజ్యాంగ రచనా నిపుణుడు అంబేద్కర్ ఈ విషయాన్ని ఎప్పుడో చెప్పారు. రిజర్వేషన్లు పరిమిత కాలమే ఉండాలన్నారు.

తెలుగు రాష్ట్రం పెద్దలు అనంతశయనం అయ్యంగార్ వంటివారు వెనుకపడిన జాతుల అభ్యున్నతి కోసం అనంతమైన కృషి చేసారు. ఆంధ్రకేసరి ప్రకాశం పంతులుగారు 'హరిజన్ డే' అంటూ వారికో మహత్తరమైన స్థానం కల్పించారు. గోరా గారు ఏకంగా హరిజన స్త్రీనే వివాహమాడారు. పొట్టి శ్రీరాములు గారు హరి జనోద్ధరణ కోసం పాటుపడ్డారు. ఇంతటి మహాత్ములు పుట్టిన తెలుగు గడ్డలో దుష్కర గరిష్ఠుడైనవాడొకడు పుట్టడం, పెరగడం, తూలనాడటం తెలుగు రాష్ట్రాలకే చేటు.

తెలుగులో ఇద్దరు వాగనుశాసనులు, ఉద్ధండ మహోద్దండ పండితులున్నారు। ఒక్కరు నన్నయ్య! రెండవవారు గిడుగు రామమూర్తి పంతులు!

మొదటివారు మహాభారత ఆంధ్రీకరణ ఆద్యులు. రెండవవారు వాడుక భాషా ఆద్యులు! ఒకరు రాజమహేంద్రవరం వారు, రెండవ వారు బరంపురం వారు. ప్రజల్లోకి చొచ్చుకుని పోవాలంటే వాడుక భాషే ఉపయుక్తంగా ఉంటుందని, వాడుక భాషోద్యమం చేబట్టి, భాషను విజయపథంలో నడిపించినవారిని నిరతమూ స్మరించాలి. ప్రజల పెదవులపై, సుస్సులభంగా పల్లవించాలంటే వాడుక భాషాగతమైన భాషే వాడాలి. వాడుక భాష వినా వేరే మార్గం లేదు. అందుకే వాడుక భాషకు శ్రీకారం చుట్టారు గిడుగు వారు. భాషాగతమైన సామర్థ్యం లేకపోతే ప్రజలు విషయగ్రహణంలో వెనకపడిపోతారు. మాతృభాషా పరమైన ఆలోచనం స్థిరపడాలంటే జటిలమైన ఆలోచన అవగాహనకు రాజమార్గం వాడుకభాషే! మాతృభాషాలోచనం చేయనివాడు, కృషి చేయనివాడూ బ్రతికుండీ చచ్చినవాడే.

అందుకే మహాకవి కాళోజి నారాయణరావు విసిగి వేసారిన హృదయంతో – తెలుగువాడయ్యుండీ తెలుగు రాదనువాడవు చావవేమిరా అన్నాడు.

ఆయన సామాన్యుడేఁవీ కాడు, బహుభాషా ధురీణుడు! భారత పూర్వ ప్రధానియైన పి.వి. నరసింహారావు అనుంగుమిత్రుడు. నరసింహారావు మితభాషుడై, ఈయన అమితభాషి, ముక్కుకు సూటీగా పోయే తీవ్ర తెలుగు భాషాభిమాని. ఆయన్ను గురించి అనంతమైన చరిత్ర ఉన్నది. ఇప్పుడీ వ్యాసానికి అంతరాయం గాకూడదని నిలిపివేస్తున్నాను.

దేశానికి స్వాతంత్రం ఎటువంటిదో, ప్రజలకు భాషా స్వాతంత్రమూ అటువంటిదే.

మాతృభాషా పరిరక్షణోద్యమంలో తూర్పు బెంగాలీలు తమ ప్రాణాల్నే పణంగా పెట్టారు. అలా వారు ప్రాణాల్ని ఆహుతి చేసిన





గిడుగు రామమూర్తి

రోజునే మనం మాతృభాషా దినోత్సవం జరుపుకుంటున్నాం. ఐక్యరాజ్య సమితి ఆరోజును మాతృభాషా దినోత్సవపు రోజుగా రూపొందింపచేసిందేంటే సామాన్య విషయం కాదు.

ఐరోపా దేశాలన్నీ ఆంగ్లం మాట్లాడే దేశాలు కావు. నార్వే, స్వీడన్, ఫిన్‌లాండు, డెన్మార్కు, జర్మనీ, బెల్జియం ఆదిగా గల దేశాల్లో – వారి వారి మాతృభాషల్లోనే విద్యాబోధనం జరుగుతుంది. రష్యా, చైనా దేశాల్లో వారి భాషల్లో విద్యాబోధన చేస్తూనే, మరో భాషను మాధ్యమిక స్థాయిలోనూ, ఇంకో భాషను పై స్థాయిల్లోనూ బోధిస్తున్నారు.

దేశానికి స్వాతంత్ర్యము ఎలాటి పరమార్థం కూరుస్తుందో, ప్రజలకు మాతృభాషాధ్యయనం అంతటి పరమార్థమూ కూరుస్తుంది.

అందుకే మనం తెలుగుకు విశేష కృషి చేసిన గిడుగు రామమూర్తి పంతులు గారి జన్మదినమునే తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం.

దినోత్సవాలూ, వసంతోత్సవాలూ మనసునుల్లసింపచేసే మహోత్సవాలు. మనసునకు ప్రేరణ కల్పించే మహోత్సవాలు. మాతృ భాషను ఎవరూ మరువరాదు. భాషను మరిస్తే తల్లిని మరచినంత మహాపాపాన్ని కట్టుకుంటామని గుర్తుచేస్తున్నాను.

జయహో మాతా! అనంత చరితా! అమృతమూర్తీ! ఆనంద కల్పవల్లీ! ఆంధ్ర భాషామతల్లీ! జయహో!

ఏమనీభవింతునూ! ఆంధ్రదేశ చరితా! వేడ్కమీర చెప్పగా, వేయి నోళ్ళు చాలవూ!–అని అందుకే అన్నాను.

నీలజల శ్రేణి వారనుంచీ ధవళ పర్వతశ్రేణి కాశ్మీరము వరకూ తెలుగు కేతనమెగురవేసిన తెలుగుభాష! తెలుగుభాషా సౌరభము చెప్పనలవి కాదు; చెప్పడానికి వేయినోళ్ళు చాలవూ. ❑

Beautiful City - Beautiful Hotel

Foreverar your Serivice in the Heart of Visakhaparnam

HOTEL Daspalla

Suryabagh, Visakhapatna - 520 020, A.P., India.
Ph : 2564825 (6 Lines), 2563141 (4 Lines), Fax : 91-0891-2562043
E-mail : dspvizag1@rediffmail.com, Visit us at : www.daspallahotels.com
Call National Toll Free No. : 1800-425-4225

రుచికి, సువాసనకి, ఆరోగ్యానికి నాణ్యమైన
"అజంతా"
వక్కపొడి
రవికుమార్ అండ్ కంపెని - చెన్నై
044 25204046, 26171341

అతి పురాతనం... అత్యంత రమణీయం

హంపీ విరూపాక్షాలయం



సిరులు పొంగిపొరలిన సీమ. రతనాలు రాశులుగ పోసి అమ్మిన నేల. సంగీతం, సాహిత్యం రెండు కన్నులుగా విలసిల్లినది. కవులు, రచయితలకు వేదికగా భాసిల్లిన భువన భవనమది. లేళ్లు, పులులు కలసి సఖ్యతగా మెలిగిన చోటు. రాయలు పాలించిన సువిశాల సామ్రాజ్యము. శిలలపై శిల్పాలు చెక్కి, సృష్టికే సొగసులు అద్దిన నగరము. అదే హంపీ. అక్కడి విరూపాక్ష స్వామి ఆలయాన్ని చూడాలంటే ఎన్ని కన్నులూ చాలవనిపిస్తుంది.

పదిహేను వందల ఏళ్లనాటి ఆ ఆలయం అలనాటి అపురూప శిల్పకళకు అద్దం పట్టినట్లగుపిస్తుంది.

విరూపాక్షాలయంతో బాటు విజయనగర సామ్రాజ్య స్థాపనకు ఆద్యుడైన విద్యారణ్యస్వామి వారి ఆలయం. గణపతి దేవాలయం, కోదండ రామాలయం, అచ్యుతరాయల గుడి, బదివి లింగం, ఉగ్రనరసింహస్వామి ఆలయాలతోపాటు గజశాల, రాణిస్నానపు గది, కమల మహల్, రాతిరథం, రామాయణ మహాకావ్యంలో వర్ణించిన పంపా సరోవరం, ఋష్యమూక పర్వతం ఇలా చూస్తుంటే వేల ఏళ్లనాటి సాంస్కృతిక వారసత్వం కనులముందు సాక్షాత్కరించినట్లనిపిస్తుంది.

విరూపాక్షునికి బొబ్బట్లే రుచి!

విరూపాక్ష స్వామివారికి బొబ్బట్లు నివేదనం చేస్తారు. ఆయనకు బొబ్బట్లు యిష్టమంటారు. వెనుకనున్న శంకరాచార్యులవారి ఆశ్రమం నుంచీ బొబ్బట్లు తయారుచేసి నివేదనం చేస్తూంటారని విన్నాను. ఆ బొబ్బట్లు నేనూ రుచి చూసాను. చాలా రుచిగా ఉన్నాయ్. ఈ విరూపాక్షాలయం కర్ణాటక ప్రభుత్వం వారి ఆధీనంలో ఉన్నది. శిధిల శిల్పాల్ను మరీ శిధిలం గాకుండా సంరక్షింప బడుతూన్నాయ్. అంటే శ్రీకృష్ణదేవరాయల చిరకాల వాంఛిత శిల్పాలు నామ రూపాలు లేకుండా శిధిలంగాకూడదనేమో! ఆ శిధిలాల శిల్పాలలోని సౌందర్యమే ఓరగంటి చూస్తున్న స్త్రీ వదనంలా కనిపిస్తూంటుంది. రోజుకెందరో చూడడానికి వస్తారో! ఎంతగా ఆనందించి వెళ్ళలేక వెడతారో? ఓ మంటప స్తంభం తట్టినవారికి సరిగమలు వినిపిస్తాయంటే ఆనాటి వైభవాన్ని స్మరణీయంగా చెబుతూన్నట్లే కదా! అహో విజయనగరమా! విద్యారణ్యుల ఆశ్శీఃర్బలమా! ఆయన చెప్పిన ముహూర్తానికే పునాదులు వేసి వుంటే నీకీ శిధిల స్థితి వచ్చేది కాదు కదా! ఇప్పుడైనా నీకేఁవి? ఆనాటి శిల్పకళా విభూతులకు సాక్షిగా నిలిచావు; నేత్రానందం కలిగిస్తున్నావ్! విజయ, విభవ నగర వైభవాల స్మృతిగా ఉన్నావ్! జోహార్లు నీకు! జేజేలు నీకు!

అపురూపమైన చరిత్ర :

విరూపాక్ష దేవాలయం ప్రత్యేకత అంతా, ఇంతా కాదు. అత్యున్నతమైన గోపురాదుల తోనూ, ప్రాకారాలతోనూ, సజీవ శిల్పాలతోనూ కనిపిస్తూ కనువిందు చేస్తుంది. విదేశీ యాత్రికులు, చరిత్రకారులు సైతం హంపీ విజయనగర సామ్రాజ్యంలోని విరూపాక్ష దేవాలయపు వైభోగాన్ని వేనోళ్ల పొగిడారంటే... ఐక్యరాజ్య సమితి సాంస్కృతిక విభాగం ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తించారంటే, ఈ కట్టడం ఔన్నత్యాన్ని అర్థం చేసుకోవచ్చు. తుంగభద్రా నదికి దక్షిణ తీరాన ఎత్తయిన రాతిగుట్టలపై ఉన్న హంపీ గొప్ప పౌరాణిక క్షేత్రం.

చారిత్రిక హంపీ నగరానికి అనెగొంది, విరూపాక్షపురం, హోసపట్టణం, హోస పంపా పట్టణం, హంపీ, విద్యానగరం తదితర పేర్లున్నట్లు ఇక్కడి శిలాశాసనాలను బట్టి తెలుస్తుంది. విజయనగర సామ్రాజ్య స్థాపనకు ముందే విరూపాక్షస్వామి ఆలయం, బేలూరులోని చెన్నకేశవస్వామి ఆలయాలు ఉన్నాయి.

అతి ఎత్తైనదీ, ప్రధానమైనదీ అయిన 165 అడుగుల తూర్పు రాజగోపురంలో నుంచి లోనికి అడుగుపెట్టగానే ఎడమచేతివైపు మూడు తలల చిన్న నంది విగ్రహం అగుపిస్తుంది. గోపురమే పదకొండు అంతస్తులుగా ఉంటుంది. ప్రాకారం కూడా అతి పెద్దది. ప్రథమ ప్రాకారం పశ్చిమ దిశన కనిపించే మరో గోపురానికి రాయలగోపురమని పేరు. ప్రాకారంలో ధ్వజస్తంభాలు, దీపస్తంభాలు, అనేక చిన్న దేవాలయాలున్నాయి. ఈ ప్రాకారంలో ఎదురుగా కనిపించేదే విరూపాక్షాలయం. హంపీలో అత్యంత ప్రాచీన ఆలయం. ఈ ఆలయంలోని కొన్ని కట్టడాలను మొదటి హరిహర రాయలు కట్టించగా, ఆలయంలోగల రంగమంటపాన్ని శ్రీకృష్ణదేవరాయలు పట్టాభిషిక్తుడైన సమయంలో కట్టించాడు. గుడిలోపలి భాగంగా పంపాదేవి, భువనేశ్వరీ మూర్తి నవగ్రహ సన్నిధులున్నాయి. ఆలయానికి ఉత్తర దిక్కున రత్నగిరి గోపురం. ఆ గోపురాన రత్నగర్భ వినాయకుడితో సహా మరికొన్ని సన్నిధులున్నాయి. విరూపాక్షాలయానికి వెనుకవైపున విద్యారణ్యస్వామివారి సన్నిధి ఉంది. హంపీ శంకరాచార్యులవారి ఆశ్రమం ఉన్నది. ఇక్కడ ఒక చిత్రమేమిటంటే... విద్యారణ్యస్వామి ఆలయం ముందువైపున ఉన్న రాతిగుహలో శ్రీ విరూపాక్షస్వామి ముఖద్వార గోపురం తలకిందులుగా కనపడుతుంది. సూర్యుడెక్కడున్నా, ఏ వేళప్పు డైనా గోపురబింబం మాత్రం చెక్కుచెదరకుండా స్థాణువులా అలాగే నిలిచి కనిపిస్తుంది.

ఇక్కడి సమీపంలోనే ఉండే విఠలాలయం శిల్పకళకు సిసలైన సంపదగా శోభిల్లు తుంది. ఆలయంలో గల స్తంభాలును తాకితే చాలు... సప్తస్వరాలూ పలుకుతూ సందర్శకులకు స్వాగతం పలుకుతాయి. ఇవేగాదు ఈ ఆలయంలోని అనేక స్తంభాలపైన చెక్కిన పక్షులు, చేపలు, హంసలు ఊపిరి పోసుకుని వచ్చి మనమీద దూకుతాయేమో అన్నంత సజీవంగా ఉండటం... అలనాటి పనితనానికి శిల్ప కళాచాతుర్యానికి నిదర్శనం.

– డి.వి.ఆర్. భాస్కర్ గారికి కృతజ్ఞతలు

భగవంతునికి భక్తునికి
అనుసంధానమైనది

అంబికా దర్బార్‌బత్తి

అలనాటి అమ్మలే 'అమ్మ' గా కీర్తింపబడింది

ఒక సాధారణ కుటుంబానికి చెందిన వ్యక్తి, తల్లి వేద కోరికపై కళారంగంవైపు దృష్టి మరల్చుకొని, ఆ రంగాన తన హావ, భావాలతో పాటు ముద్దులొలికే మాటలతో ఆ తరం యువతరం హృదయాలలో కథానాయికగా వెలుగొంది. అనుకోని విధంగా రాజకీయరంగంలో అడుగుపెట్టి, ప్రజల హృదయాలలో "అమ్మ"గా స్థానం పొందిన జయలలితనే నేటితరం, భావితరాలు కూడా మర్చిపోలేని ఖ్యాతి గడించింది. చివరి జీవితం విషాదంగా పరిణమించింది.

1948 ఫిబ్రవరి 24వ తేది జయరామ్, వేదవల్లిలకు కర్ణాటకలోని మెల్‌కోట పాండవపుర తాలూకా, మాండ్య జిల్లా (అప్పట్లో మైసూర్ రాష్ట్రం) జయలలిత తమిళ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించింది. జయలలిత పాఠశాల, కళాశాలలో ప్రథమ శ్రేణిలో మార్కులు సాధించేవారు.

ఆమె మైసూర్‌లో నివసిస్తున్నప్పుడు "జయ విలాస్", "లలిత విలాస్" అనే పేర్లతో ఉండేవి. జయ తాతగారు నరసింహన్ రంగాచారి. మైసూర్ రాష్ట్రంలో ఒక సర్జన్‌గా, సంస్థాన్ ఆస్థాన వైద్యునిగా పనిచేశారు. జయలలిత తండ్రి జయరాం న్యాయవాది, ఆయన డబ్బంతా దుబారాగా ఖర్చుచేసి, చిన్న వయస్సులోనే మరణించాడు.

1950లో వితంతువైన జయలలిత తల్లి వేద బెంగుళూరులో ఆమె తండ్రి దగ్గరకు వెళ్ళారు. పెద్దతల్లి విద్య ఎయిర్‌హోస్టస్‌గా పనిచేసింది.

1950లో జయలలిత పిన్ని అమృతవల్లితో మద్రాసు వచ్చారు. తల్లి ఒత్తిడితో, జయలలిత చదువుకు స్వస్తి చెప్పి, నాటక రంగంలోను, చలనచిత్ర రంగంలోను గ్లామర్ నటిగా అడుగుపెట్టారు. 1972లో తమిళనాడు ప్రభుత్వంచే "కళైమామణి" బిరుదు నందుకున్నారు. అనేక డాక్టరేట్లను, ఇతర గౌరవ పురస్కారములు అందుకున్నారు. 1991 మరియు 2016 వరకు మధ్య 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఏ.ఐ.ఏ.డి.యం.కె)లో ఆమె ప్రధాన కార్యదర్శిగా ఉండి, ఆ కేడర్‌కు ఆమె "అమ్మ"గా పిలువబడ్డారు. తమిళ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా ఉండి అధికార పార్టీకి ఒక ధీరోధాత్త మహిళగా పోరాడి, పురట్చితలవై విప్లవనాయకిగా పేరందుకున్నారు.

జయలలిత 1960లో తమిళ చలనచిత్రంలో ప్రవేశించి, తెలుగు, కన్నడ, హిందీ భాషలకు చెందిన సుమారు 140 చిత్రాల్లో నటించారు. రాజకీయ రంగంలో మొదట్లో రాజ్యసభ సభ్యురాలుగా పనిచేశారు. యం.జి.ఆర్. మరణానంతరం 1989 ఎన్నికల్లో ప్రతిపక్ష నేత అయ్యారు. పిన్న వయసులోనే ముఖ్యమంత్రి కాగలిగిన తమిళ మహిళ ఈమే. భారతదేశంలో నెలకు ఒక్క రూపాయి జీతం తీసుకున్న మొట్టమొదటి మహిళా ముఖ్యమంత్రి జయలలిత. ఆమె పెంపుడు కొడుకు పెళ్ళికోసం ఆమె కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఒక అవినీతిపరురాలుగా, కోర్టు కేసులు ఆమెను చుట్టుముట్టాయి. 1988 సాధారణ ఎన్నికల సమయంలో అన్నా డి.యం.కె కి, అప్పటి బి.జె.పి. ప్రభుత్వ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పాయ్ ప్రభుత్వం మద్దతు నుంచీ వైదొలగింది. మరో సాధారణ ఎన్నికల్లో కేవలం ఒక సంవత్సరం తర్వాత ఏ.ఐ.డి.యం.కె. అధికారంలోకి తిరిగి వచ్చింది. 2001లో జయలలిత వ్యక్తిగత కేసుల కారణంగా ఆమె పోటీ చేయలేకపోయారు. తర్వాత 6 నెలలకే ఆమె నిర్దోషిగా రుజువు కావడంతో తిరిగి ఆమె ఎన్నికల్లో పోటీచేసి, గెలుపొంది ముఖ్యమంత్రి అయ్యారు. 2006-2011 ఆమె పార్టీకి ప్రతిపక్షం లేకుండా పోయింది. అమ్మ క్యాంటీన్లు, అమ్మ ఉప్పు, అమ్మ మినరల్ వాటర్ వంటివి ఆమె ప్రభుత్వపరంగా సంక్షేమ కార్యక్రమాలు చేసి ప్రజలకు దగ్గరయ్యారు. 2015 మేలో ఆమెను మళ్ళీ కొన్ని అవినీతి కేసులు చుట్టుముట్టి జైలుజీవితం గడపాల్సి వచ్చింది. అనంతరం అవి కూడా వీగిపోయి తిరిగి ముఖ్యమంత్రిగా నిలబెట్టాయి. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె తిరిగి ఎన్నిక కాబడి మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు.

2016 సెప్టెంబర్ 22వ తేదీన ఆమె తీవ్ర అస్వస్థతకు గురి అయి 75 రోజులు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొంది, 5 డిసెంబర్ 2016న మృతిచెందారు. ఈమె మృతికి తమిళనాడు దుఃఖసాగరమయ్యింది. ఆమె అంతిమ యాత్రలో పాల్గొన్న జనవాహిని ఓ చరిత్ర. భారతదేశం ఒకరోజు సంతాపంగా ప్రకటించి, జాతీయ సంతాపంగా, సగం ఎత్తులో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండా ఉంచింది. డిసెంబరు 6వ తేదీ నుండి 12 వరకు (ఏడు రోజులు) తమిళనాడు ప్రభుత్వం సంతాప దినాలుగా ప్రకటించింది. పుదుచ్చేరి ప్రభుత్వం, పంజాబ్ ప్రభుత్వం, ఉత్తరాఖండ్, బీహార్ ప్రభుత్వాలు సంతాపం వ్యక్తపరచి, ఒకరోజు సెలవును ప్రకటించాయ్. ఇంతటి ఘన గౌరవం సాధించిన నాయకురాలు చరిత్రలోనే లేరు. ❑

We Provide your comfortable Stay and Tasty Food Hospitality

bd

Bhimas Deluxe Hotel

(PROPRIETORS BHIMAS HOTELS LIMITED)

34-38, G.Car Street (Near Railway Station),
TIRUPATI - 517 501 (A.P.)
Phone : 0877-2225521, 6669199, Fax : 2225471
Website : www.bhimasdeluxehotels.com
E-mail : bhimasdeluxe@rediffmail.com

SRI RAJARAJESWARI JEWELLERY

The Oldest Jewellery Shop in Pondy Bazaar

81, Pondy Bazar, T. Nagar, Chennai - 600 017.
Phones : 28152387, 28154653

The Purest Treasurer Mortal Times Afford is Spotless Reputation

శ్రీ భగవద్గీతా మకరందం!

శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

110

పదునెనిమిదవ అధ్యాయము - మోక్ష సన్న్యాస విభాగయోగము

64. సర్వగుహ్యతరం భూయశ్శృణు మే పరమం వచః
ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్.

వ్యాఖ్య:- 'సర్వగుహ్యతమమ్' -గుహ్యమ్=రహస్యమైనది, గుహ్యతమమ్=పరమరహస్యమైనది, గుహ్యతమమ్=మిగుల పరమరహస్యమైనది, సర్వగుహ్యతమమ్=మిక్కిలి అత్యంత పరమరహస్యమైనది. - ఈ ప్రకారముగ శ్రీకృష్ణపరమాత్మ తాను వేయగలిగినన్ని విశేషణములన్నిటిని వేసి ఈ పదమును ప్రయోగించిరి. బోధయొక్క రహస్యత్వపరిమాణము, ప్రభావము దీనిచే గోచరమగుచున్నది. మఱియు చెప్పబోవు బోధయందు పరమ విశ్వాసము, కుతూహలము ఈ పదముచే ఏర్పడుచున్నవి.

'భూయః' - మఱల చెప్పుచున్నాను వినుము. శిష్యునిపైగల వాత్సల్యముచే గురువాతనికి బోధను మఱల మఱల చెప్పును. చెప్పినదానినే మఱల జ్ఞాపకము చేయును. క్రిందటిశ్లోకమున 'ఇతి తే జ్ఞాన మాఖ్యాతమ్' అను వాక్యమును చెప్పి భగవానుడు గీతాబోధనంతను పరిసమాప్తము చేసిరి. అయినను అర్జునిపైగల వాత్సల్యముచే ప్రేరితుడై మఱల కొంత ఉపదేశము చేయదలంచి ఈ వాక్యములను తిరిగి వచించిరి.

'పరమం వచః' - అని చెప్పుట వలన ఈ చెప్పబోవు వాక్యములు పరమోత్కృష్టము లని స్పష్టమగుచున్నది. సాక్షాత్ భగవంతుడే వానిని ఉత్కృష్టములని పేర్కొనుటవలన ఆ వాక్యములపై జనులెంతటి విశ్వాసము గలిగియుండవలెనో ఊహించు కొనవచ్చును.

'ఇష్టోఽసి మే దృఢమితి తతో వక్ష్యామి తే హితమ్' - గురువు యొక్క ఇష్టమును సంపాదించుకొనుటలోనే ఉన్నది శిష్యుని ప్రజ్ఞ. గురువునకు ప్రీతిపాత్రుడగుట శిష్యునకు గొప్పవరప్రసాదము. ఏలయనిన, ప్రీతిపాత్రుడగు శిష్యునికే గురువు తన హృదయమును విప్పి అతిరహస్యములైనవానిని ఉపదేశించును. కనుకనే సేవాశుశ్రూషలద్వారా, నమస్కారాదులద్వారా, వినయవిధేయతల ద్వారా గురువు యొక్క ప్రీతిని, ఇష్టమును సంపాదించుకొనినచో ఇక ముక్తిమార్గము శిష్యునకు చేతికి అందినట్లే యగును. ఈ విషయమునే భగవానుడు 'తద్విద్ధి ప్రణిపాతేన'... (4-34) అను శ్లోకము ద్వారా పూర్వము స్పష్టపఱచియుండిరి.

ఇచట అర్జునుడు గురువగు శ్రీకృష్ణునకు ప్రీతిపాత్రుడయ్యెను. ఈసంగతిని శ్రీకృష్ణుడే 'ఇష్టోఽసి మే దృఢమితి' అను వాక్యము ద్వారా తేటతెల్లమొనర్చిరి. హృదయమెపుడు పరిపక్వమై, నిర్మలమై, భక్తియుతమై యలరారునో, అపుడు గురువాతనిని వెతకి కొనుచువచ్చి అతని హృదయక్షేత్రమునందు జ్ఞానబీజమును నాటిపోవును. చరిత్రలో అనేక దృష్టాంతము లిట్టివి కానంబడుచున్నవి. ప్రస్తుత సందర్భమునగూడ అర్జునుడు పరిపక్వ నిర్మలహృదయుడుగా నుండుటంబట్టి సాక్షాత్ భగవానుడే అర్జునునకు స్వయముగ హితమును బోధించిరి. మోక్షమునకు ఎవరు దారిచూపుదురాయని చింతింప పనిలేదు. వారి వారి హృదయమును, మనస్సును, భక్తిసంయుతముగ, పవిత్రముగ నుంచుకొనిన చాలును. సద్గురువుల యొద్దకు చేర్చును. లేక తానే వారిహృదయమున సద్బోధలను గావింపజేయును.

'నీవు నాకు ఇష్టుడవైనందువలన నీకు హితమును చెప్పుచున్నాను' అని భగవానుడు అర్జునునితో చెప్పుటవలన సర్వేశ్వరునియొక్కయు, సద్గురువుల యొక్కయు అనుగ్రహమును సంపాదింపనివారికి వారిద్వారా బోధయు లభింపకుండునని స్పష్టమగుచున్నది. కనుకనే శాస్త్రములలో పెక్కుచోట్ల ఈశ్వరానుగ్రహములేనిచో, సద్గురువుల అనుగ్రహములేనిచో అద్వైతజ్ఞానము (ఆత్మ సాక్షాత్కారము) కలుగజాలదని చెప్పబడినది. కాబట్టి ముముక్షువులగు సాధకు లందరును ఇవ్విషయమున కడుజాగురూకులై సర్వేశ్వరునియొక్కయు, సద్గురువుల యొక్కయు అనుగ్రహమును సంపాదించుటకొఱకై నామస్మరణ, పూజా, సేవాది కార్యములను జేయుచు భక్తిభావసమన్వితులై యుండవలెను.

65. మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు
మామే వైష్యసి సత్యం తే ప్రతి జానే ప్రియోఽసి మే.

వ్యాఖ్య:- ఈ శ్లోకము, రాబోవు చరమశ్లోకము గీతాసారమును తెలుప నవియైయున్నవి. భగవానుడు అతిరహస్యమగు బోధను చెప్పెదనని పలికి వీనిని ప్రారంభించుటవలన ఈ శ్లోకముల యొక్క మహత్తు ఎట్టిదో ముందుగనే ఊహించుకొనవచ్చును. ఈ రెండు శ్లోకములందును మొదటిపాదము 'సాధనను' రెండవపాదము 'సాధ్యమును' తెలుపుచున్నవి. అనగా ఏ సాధనచేయవలెనో మొదటిపాదములో చెప్పి దానికి లభించు ఫలితమునుగూడ వెంటనే రెండవ పాదములో చెప్పివైచెను. ఇచట నాలుగు సాధనలు పేర్కొనబడినవి. 1. మనస్సును దైవమందు లగ్నముచేయుట 2.దైవమందు భక్తిగలిగియుండుట 3.దైవమునే ఆరాధించుట 4.దైవమునకే నమస్కరించుట. ఈ నాలుగు సాధనలను చేయువాడు లక్ష్యమగు పరమాత్మను తప్పక పొందగలడు (మామేవైష్యసి). పరమాత్మప్రాప్తియే ఈ సాధన యొక్క ఫలితమైయున్నది.

కాబట్టి జనులు తమ మనస్సును ప్రాపంచిక దృశ్యవిలాసములనుండి, శబ్దాది విషయములనుండి మఱలించి ఆత్మయందే (దైవమందే) నెలకొల్పవలెను. మఱియు జనులకు ఏ భక్తి, ఏ ప్రీతి బాహ్యవిషయములందు కలదో దానిని అచ్చోట నుండి మఱలించి భగవంతునియందు స్థాపించవలెను. వారినే అర్చించవలెను. ధ్యానించ వలెను. వారికే నమస్కరించవలెను. అజ్ఞానులగు జనులు అట్లుచేయక తమ చిత్తములను దృశ్యవిషయములందే లగ్నముచేయుట, వానినే సేవించుట, కామాది రాక్షసులకే నమస్కరించుచు, వారినే అర్చించుచు, పరిపోషించుచున్నారు. అట్టివారు భగవానుని యెన్నడును పొందలేరని ఈ శ్లోకముద్వారా స్పష్టమగుచున్నది. కావున అట్టి విషయసేవనమును వదలివైచి జనులు తమ చిత్తమును పరమాత్మయందే కేంద్రీకరించవలెను. అత్తఱి వారు పరమాత్మను నిక్కముగా పొందగలరు.

'సత్యం తే ప్రతిజానే' - ఆ ప్రకారము సాధనలను చేయువారు భగవానుని పొందుదురో - లేదో యని అర్జునునకు సంశయములు కలుగునేమోయని తలంచి కాబోలు 'ఇది సత్యము నేను ప్రతిజ్ఞ చేసి చెప్పుచున్నాను' అని శ్రీకృష్ణమూర్తి అసందిగ్ధముగ చెప్పివైచిరి. సాక్షాత్ భగవానుడే తాను ప్రతిజ్ఞ చేసి చెప్పుచున్నానని పలికినపుడు ఇక ఆ వాక్యము లెంతటి పరమసత్యములో ఊహించుకొనవచ్చును. ఈప్రకారముగ భగవానుడు ప్రతిజ్ఞచేసి చెప్పినచోట్లు గీతలో చాల అరుదు. కావున సాధకు లిట్టి అపూర్వవాక్యములపై పరిపూర్ణశ్రద్ధనుంచి తదనురీతి యాచరించి, భగవత్సాక్షాత్కారమను మహోన్నత ఫలితమును బొంది కృతార్థులు కావలయును.

'మన్మనాభవ' - అను వాక్యమునందు కర్మ, భక్తి, ధ్యాన, జ్ఞానములను నాలుగు సాధనలున్ను తెలుపబడినవి.

(తరువాయి వచ్చే సంచికలో)

కాశీలో కైలాసు వాసిగొన్నాడు!

వాసిగొన్న కాశీలో వంద గదుల శ్రీ రామతారకాంధ్రాశ్రమం వాసిగొంటున్నది!

మొన్న మొన్నటివరకూ మానసరోవర్‌ఘాట్‌లో ఉన్న శ్రీరామ తారకాంధ్రాశ్రమం, వారణాశి సోనాపూరు డోర్ నెం. 29, 13/23 నందు మరో వంద గదుల అనుబంధాశ్రమం నిర్మించుకుని, 2017 ఏప్రిల్ 21 నాటికి ప్రధమ వర్షోత్సవం జరుపుకున్నది. కీ॥శే॥ శ్రీశ్రీశ్రీ రామభద్రేంద్ర సరస్వతీ స్వాముల మనుమడైన చిరంజీవి వి.వి. సుందరశాస్త్రి (మేనేజింగ్ ట్రస్టీ), అవిరళ కృషికి ఛైర్మన్ శ్రీ పి.వి.ఆర్. శర్మ, వైస్ ఛైర్మన్ శ్రీ ఎం.సీతారామయ్య, ట్రస్టీలు కె.ఎల్.ఎన్. శర్మ, యు.ఆర్.కె.మూర్తి, దూబగుంట శ్రీనివాస్, ఎం.ఆర్.కె. రాజు, శ్రీ పురాణం శ్రీనివాస్ ప్రభృతులు.

కాశీ విశ్వనాథుని ప్రాంగణానికి ముందున్న అన్నపూర్ణ యెలాగో వారణాసి సోనాపూర్ ఘాట్‌లో ఉన్న ఆంధ్రాశ్రమం అలాంటిదే! అయితే అచట దొరకని వసతులిక్కడ లభిస్తాయ్. భోజన, వసతి ప్రియత్వము నందచేస్తాయ్. చాలు చాలు అనడమే మన వంతు, చాలనేవరకూ పెట్టడం వారి వంతు.

అవసరమైతే ఆవకాయ వడ్డిస్తారు. కూర, పచ్చడి, సాంబారు, పెరుగులకు లోటే రానీయరు. వియ్యాలవారిలా భోంచేసి రావచ్చు.

అనువుగానిచోట అధికులమనరాదు అంటారు. కాశీ ఆంధ్రాశ్రమంలో మనల్ని అధికులుగానే చూస్తారు. కాశీ వెళ్ళినప్పుడొకసారి వెళ్ళి చూడండి. ఆ శుచీ, రుచ్య, వసతులను చూడండి.

కాశీలో ఇంత రుచ్యంగా, శుచిగా భోజనం పెట్టేవారున్నారా – అని మీరే తెలుసుకుంటారు. అదంతా శ్రీ రామభద్రేంద్రస్వామి వారి కరుణావీక్షనం; దూరదృష్టీ!

ఎంతమంది వచ్చినా, గుండెల్లో పొదవి పెట్టుకుంటుంది కాశీలోని ఆంధ్రాశ్రమం. కడుపు చూచి కడుపు నిండా భోజనం పెడతారు. మేనేజింగు ట్రస్టీ సుందరశాస్త్రి, ఛైర్మన్ శ్రీ పి.వి.ఆర్. శర్మ, వైస్ ఛైర్మన్ ఎం.సీతారామయ్య ప్రభృతులు.



Compliments from

Sri Krishna Bhat

When you come to Holy Pilgrimage Centre Tirupati & Tirumala

WOOD SIDE ANNEXE

Opp. to Govindarajulu Temple, 20. E.car Street, Tirupathi.

WOODSIDE

HOTEL WOODSIDE

E.Car Street, Tirupathi. Ph : 2284464

చిన్తయే యెరుంగనివాడు! చి(న్తా)ంతా ప్రభాకరరావు!

విధిని విశ్వసించి రూపకల్పన చేసాడు!

విధిని విశ్వసించిన వ్యక్తి, చింతాకంత చింతతో 'విధి'కో రూపం కల్పించాడు. ప్రకృతీమాత ఆయన సహచరి అన్నాడు. అంతా విధివిలాసంగానే జరుగుతూందని, విశాఖ పట్టణంలో విధి విలాసం మా(న)సపత్రికను కూడా పలు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాడు.

ఆయన విశాఖపట్టణం వాసి. విధి మందిరం తూర్పు గోదావరి జిల్లా మోరిలో ఉన్నది. ఈ మూలనుంచీ ఆ మూలకు ఆయన వెళ్ళివస్తుంటాడు. ప్రవరునిలా పాదలేపనలేమైనా రాసుకున్నాడేమో అనుకుంటూ ఉంటాను.

అందరూ విశ్వసించే విధిని ఆయనా విశ్వసించాడు. కావుననే, ఆయన తన స్వగ్రామం మోరిలో విధికొక ఆరాధనా మందిరం నిర్మించాడు. ఒక్క తులసీదళం భక్తితో సమర్పిస్తే విధి, వారి కోరికలు తీరుతాయంటాడు.

ఈ విశ్వ సౌజన్య మూర్తుల దర్శనార్థమై మీరంతా ఆంధ్రప్రదేశ్ కోనసీమలోని తూర్పుగోదావరి జిల్లా, సఖినేటిపల్లి మండలం, వివి మెరక గాంధీనగర్‌నందున్న విధి శ్వేత భవనానికి విచ్చేయండి. పవిత్ర మూర్తుల సన్నిధిలో కేవలం 8 నిమిషాలు ధ్యానంలో గడపండి. మీ కోరిక ఏదైనా. అది నెరవేరుతుంది అన్నాడు.

మహావిష్ణు స్వరూపమైన శ్రీకృష్ణుణ్ణి సరిసమానంగా తులసీదళంతో, తనవాణ్ని చేసుకోవడానికి రుక్మిణీ చేసిన విధానాన్నే ఆయన సోదోహరణంగా తీసుకున్నాడనుకుంటాను. భగవంతుడు కోరేది ఫలం, పుష్పం, తోయం. దేనికైనా తృప్తినడినట్లు, విధి భగవానునికి భక్తితో ఒక తులసీదళం సమర్పిస్తే చాలు, కోరికలు నెరవేరుతాయని ఆయన అంటారు. ఆయన సహచరిగా ప్రకృతీ మాతకు కూడా ఒక రూపాన్ని కల్పించారు.

మనిషి అభ్యుదయం, ఆరోగ్యం. ప్రకృతీ, విధిల పైననే ఆధారపడి యున్నదనీ, వారిరువురూ ఆరాధనీయులనీ ఆయన చెప్పేదానిలో వాస్తవం ఉన్నదనీ, మేమూ నమ్ముతున్నాను. ❑

Hotel Southern - New Delhi

Hotel Southern at New Delhi - Is the Largest South Indian Hotel, equipped with 110 rooms with modern amenities, conference hall, with a Vijayawada Restaurant located in the premises, serving the best South Indian Food and Delicacies.
The Hotel is centrally located 2.5 kms from New Delhi Railway Station and 15 kms from Domestic / International Airport.

Southern Grand - Vijayawada

Hotel Southern Grand at Vijayawada - It is a recently opened hotel with 3 star kind of modern amenities and equipped with a total of 37 rooms, conference hall and a Restaurant located in the premises, serving the best South Indian Food and Delicacies.
The Hotel is centrally located 0.5 km from Vijayawada Railway Station and 19 kms from Domestic Airport.

Complimentary : **Breakfast & Transport from Rly. Station / Airport to our Hotel, subject to prior information to our offices**
■ **Bring Your Boarding Pass of Air India Airlines & Avail 10% discount on Room Tariff only**

HOTEL SOUTHERN™
style. comfort. enjoy.

18/2, Arya Samaj Road,
Karol Bagh, **New Delhi.**
Tel.: 4353 2824, 2875 4210,
Fax: 011-2875 7308
e-mail: info@hotelsouthern.com
Reservations: Call 011- 4145 0200

26-6-8, Papaiah Street, Opp. Registrar's Office
Gandhi Nagar, **Vijayawada,** Andhra Pradesh
Tel.: 66 77 777, 66 55 777,
Fax: 0866-257 2227
e-mail: bza@hotelsouthern.com

Theater Style Upto 100 Persons

మనం విశ్వబంధువులం!

ఈ విషయాన్ని గుర్తింపచేసింది భారతదేశం!

విశ్వానికి శాంతి సందేశం అందించినది భారతదేశమే! అన్నారు వివేకానందస్వామి.

చైనాలో భయంకరమైన ప్లేగు వ్యాధి వచ్చినప్పుడు డాక్టర్ కోట్నిస్ అనే మహాశయుడు చైనా వెళ్ళి, వాళ్ళందరికీ వ్యాధి నివారణ చేసి, ఆ వ్యాధితోనే అక్కడ ప్రాణాలు విడిచివచ్చాడు. అతని విశాల భావాల వ్యక్తిత్వాన్ని రాజ్‌కమల్ అధినేత శాంతారామ్ చక్కగా చిత్రీకరిస్తూ, తానే ఆ పాత్రను ధరించి, చరిత్రలో నిలిచిపోయాడు. మనదేశపు వైద్యులూ, మానవ సేవాపరాయణులు. చరిత్ర సృష్టించిన వారెందరో ఉన్నారు. మన దేశ ఉన్నతిని తెలియచేసినవారూ ఉన్నారు. వారిలో స్వామీ వివేకానందులు అగ్రగణ్యులు. వారు అమెరికాలోని చికాగో నగరంలోని సర్వమత సమ్మేళనమునకు వెళ్ళి అక్కడి సభలో గొంతెత్తి, "సోదర సోదరీమణులారా" – అని ఆంగ్లంలో సంబోధించేసరికి అక్కడి సభలోని వారందరూ నిశ్చేష్టులై, భారతదేశం నుంచీ వచ్చిన కాషాయ గుడ్డల సన్యాసి వైపు, కనులు నిగ్గడించి, చెవులు రిక్కరించి, నిశ్శబ్దం వహించి చూసారు. అహా ఏవి వింత, ఏవి విశేషం, బ్రదర్స్ అండు సిస్టర్సు అన్నాడే – ఏవి, ఆత్మీయతా సంబోధనం అంటూ తమ ఇంటి ఆత్మీయునిలా భావించి, ఆయన ఉపన్యాసం ఆసాంతమూ విన్నారు. ఏవి అక్షరానుకృతీ, ఎదలను హత్తుకునే మాధుర్య సంబోధనం అంటూ చెవులు రిక్కించి విన్నారు. మన భారతీయతలోని మాధుర్యాన్నీ విశ్వప్రేమను చాటిన వివేకానందునికి ఏఁమిచ్చి ఋణం తీర్చుకోగలం. నిత్యమూ మనం నివాళులర్పిస్తూందాం! దేశంలో ఒక్కరైననూ అటువంటి వివేకానందులుగా పుట్టాలని ప్రార్థిద్దాం అన్నారు.

నిజమైన 'భారతరత్న' ఆయనేనని – 'మిగతా భారతీరత్న' బిరుదాంకిత వ్యక్తులందరూ ఆయన తరువాత వారనే భావిద్దాం! ❑

Lovely Stay at Holy Tirupathi *The Gateway of Lord Balaji*

HOTEL MAYURA

204, 209, T.P. Area, Tirupati - 517 501 (A.P.)
(Opposite Bus Station)
Phone : 0877-2225925, 2225251, Fax : 0877-2225911
e-mail : mayurahotels@yahoo.co.in, Grams :

విశ్వ బంధువులు

హృదయాన్ని ఉదాత్తం చేసుకుంటే, మనిషికి అంతా ఆనందమే! సంకుచితంగా వ్యవహరిస్తే, ఎవరికైనా ఎప్పుటికైనా పతనావస్థ తప్పదు. అతడి మనుగడ ఉత్తమంగా సాగడానికి సత్కర్మ ఆచరణే దోహదపడుతుంది. నుయ్యి తవ్వుతున్నవాడు అంతకంతకు లోతులకు వెళతాడు. గోడ కడుతున్న వాడు క్రమక్రమంగా పైకి చేరుకుంటాడు. ఎవరు ఎటువంటి కర్మలు ఆచరిస్తే, అటువంటి ఫలితాలే పొందుతారు. ఉచ్చస్థితికి చేరాలనుకునే వ్యక్తి విశాల దృక్పథం అలవరచుకోవాలి. అతడు కేవలం ఒక వ్యక్తిగా కాక శక్తిగా పనిచేయాలి.

సృష్టిలో ఎక్కువ తక్కువలున్నట్లు కనిపిస్తుందేమో కానీ, ఎవరూ మరెవరికన్నా ఎక్కువ కాదు. ఏ ఒక్కరూ ఇంకొకరికన్నా తక్కువ కాదు. కాలానుగుణ్యమైన మార్పులు, పరిస్థితుల కారణంగా కష్టాలు అందరికీ వస్తాయి. వాటినుంచి అనేక ప్రభావాల మూలంగా బయటపడలేనివారికి చేయూతని ప్రేమతో సంబోధిస్తే విశాల భావన కలిగినవారి ఎటువంటి తరతమ భేదాలూ ఉండవు. విశ్వమంతా వారి బంధుజనమే అనుకుంటారు. ప్రతి అణువూ భగవత్ స్వరూపమేనని తలుస్తారు.

భారతదేశం నుంచి వెళ్లిన నరేంద్రుడు చికాగోలోని సర్వ మత సమ్మేళనంలో 'సోదర సోదరీమణులారా!' అని సంబోధించారు. ఫలితంగా భారతీయులే కాకుండా ప్రపంచ ప్రజలందరూ ఆయనను తమవాడిగా భావించారు.

ఇంగ్లాండులో పుట్టి ఉద్యోగరీత్యా భారతదేశానికి వచ్చిన సర్ ఆర్థర్ కాటన్ ఆంధ్రదేశానికి అనేక సేవలు, సహాయాలు చేసారు. తన ఉద్యోగం తాను యాంత్రికంగా చేసుకుపోతే జీతం, జీవితం బాగానే ఉండేవి. తనవరకే చూసుకొని ఉంటే, ఇతరులతో పాటు ఆయన చరిత్ర పుటల్లో మరుగునపడిపోయేది. కాటన్ అలా చేయలేదు. భారత ప్రజల దాహార్తి తీర్చాలని పరితపించారు. ఇచ్చట కష్టపడుతున్నవారు తన సోదరుల వంటివారని భావించారు. పనులకు సంబంధించి అనేక కష్టనష్టాలు, బాధలు ఎదురైనా ఓర్చుకున్నారు. గోదావరి, కృష్ణా నదుల మీద ఆనకట్టలు నిర్మించారు. ఆ ప్రాంతాల ప్రజలకు నేటికీ కాటన్ ఆరాధ్యుడిగా ఉన్నారు.

యుగోస్లోవియా దేశంలో పుట్టిన థెరెసా తన ఉద్యోగమేదో తాను చేసుకుపోకుండా, భారతదేశం వచ్చి కుష్టురోగులకు సేవ చేసింది. తెలుగు భాష అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం సీపీ బ్రౌన్‌కు ఎందుకొచ్చింది? అది ఆయన విశాల దృక్పథానికి సూచిక. భారత్‌లోని కుష్ఠువ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక వైద్యశాలలు స్థాపించకపోతే, విలియం కేరీకి వచ్చే నష్టమేమిటి? భారతీయ ఇతిహాసాలైన రామాయణ భారతాలను ఆంగ్లంలోకి అనువాదం చేయించారాయన. ఆ కృషి వెనుక ఉన్నవారు (పాశ్చాత్యులు), వీరు (భారతీయులు) అందరూ తనవారేనన్నది కేరీ విశాల భావన. ఒకరి భావాలు మరొకరికి తెలియజేయాలన్నదే కేరీ సత్సంకల్పం. యుద్ధరంగంలో గాయపడిన సైనికులు ఫ్లొరెన్స్ నైటింగేల్‌కు బంధువులేమీ కాదు. విశ్వబంధు భావనే ఆమెతో అన్ని సేవలు చేయించింది.

భార్యాబిడ్డలు, ఇతర బంధువులకు దూరంగా ఉండి దేశరక్షణ బాధ్యత వహిస్తారు. సైనికులు. ఎన్ని విపత్కర పరిస్థితులు వచ్చినా, అనుక్షణం సవాళ్లు ఎదురైనా వాటిని వారు దీటుగా ఎదుర్కొంటారు. సరిహద్దుల్లో నిలిచి జాతిజనుల సంరక్షణ విధులు నిర్వర్తిస్తుంటారు. ఆ సమయంలో, దేశ ప్రజలంతా తమవారేనన్న భావన ప్రతి సైనికుడికీ ఉంటుంది.

సంఘానికి, సర్వ మానవాళికి, సకల చరాచర జగతికి ఏదో ఒక రూపంలో మేలు చేయాలనుకునేవారు లోకంలో ఎందరో ఉన్నారు. వారందరూ చేసే పనులన్నీ 'విశ్వబాంధవ్య' భావనను చాటి చెబుతాయి!

– అయ్యగారి శ్రీనివాసరావు గారికి కృతజ్ఞతలనర్పిస్తున్నాం